# ★ఉపదేశం

రచన
★శ్రీమతి పి. సత్యవతి★

అర్ధరాత్రి సుమారు రెండుగంటలు గుమ్మంలో టాక్సీ ఆగింది. పైనించి కనిపెట్టుకుని కళ్లల్లో వత్తులు వేసుకుందా అన్నట్టుగా గబగబగేటు తాళాలుపట్టుకుని సీత కిందికి దిగివస్తుంది.

ఎవరో ఇంకోయిద్దరు ఒక స్త్రీ వ్యక్తితోసహా కారు వెళ్ళడం చూస్తుంది. గుడ్‌బై అంటూ వాసుదేవరావు దిగటం స్తబ్ధ అయింది నుంచున్న పాళంగా నోటమాటరాలే.

వాసు తొరతొరగా పయికి వెళ్లిపోయాడు. నిమ్మళంగా తెప్పరిల్లి గేటు తాళంవేసుకుని పయికి వెళ్ళింది వాసు సూటు విప్పకపోవటం కాకుండా బూట్లతోసహా తలదిక్కు కాళ్లు కాళ్ళదిక్కు తల పడుకుని ఉండడం చూసింది ఏం చెయ్యాలో తోచలే?

ఇదివరకల్లా ఏడ్చి ఏమిటిచేసింది. ఒక్కవ్యసనమే అని సంతోషించేది. ఇప్పుడు ఇంకోకొత్తది, దీనికికూడా ఇదివరకు అలవాటు పడ్డట్టుగానే పడాలిగావును భగవంతుడా? ఇదే కొత్తకనుక తనుచూడ్డం గుండె పగిలిపోతోంది. ఏం చెయ్యలేదు. దగ్గరగా వచ్చి ఏమండీ! సరిగ్గా పడుకోండీ అని అంది. ఓ! ఆల్‌రైట్! నువ్వు చెప్పినట్టు. వినంది ఎవ్వడూ డియర్. నా సర్వస్వం నాభాగ్యానివి, అంటూ మనిషిని గట్టిగా పట్టుకోబోతాడు-మనస్సులో బాధఉన్నా తనే అన్నీ చూసుకోవాలి.

సరె! నేచెప్పినట్టు వినేటయితే యిప్పుడు సరిగ్గా పడుకోండి! పడుకుంటా, విను ఆడదానికి మొగవాడు దాసుడు. దానిచేతిలో పడ్డాడంటే ఇంక తిరుగులేదు.

నేనుకూడా నువ్వు చెప్పినట్టు విని బాగుపడతామని అనుకుంటా! కాని బయటపోను ఇహ!

అవును, మీరు చాలామంచివారు, మంచంమీద సరిగ్గా పడుకోండి!

"డియర్‌సీతా!ప్రేమఎంత" పదిన్నర అవుతుంది బాధ పడతాడేమోనని అల్లా చెపుతుంది. తర్వాత పనిచూసుకుని వచ్చేసరికి పదిన్నర అవుతుంది రోజూ, అల్లాగే చెపుతుంది. సరే పడుకుందాం తనబాధ అతనికి తెలియదు. తెల్లవార్లూ జాగారం లాగానే గడిపింది.

ఎన్ని వందలసార్లు చెప్పింది. పదిరోజుల తరవాయిగా మళ్ళా ఈ భాగోతం మొదలు.

ఆడది తను ఏమిచేయగలదు? పది సంవత్సరాలు కాపురానికొచ్చి ఏ అయిదు సంవత్సరాలో సుఖంగా ఉంది. తతిమ్మా రోజు లన్నీ ఇల్లాగే గడిపింది. తన రోజులు బాగాలేవు పెత్తనము చేతికిచ్చి మామగారుపోయిన ఏ ఆర్నెల్లో సరిగ్గా ఉన్నాడు. మామగారు ఎంత పేరు ప్రతిష్ఠలు తెచ్చాడో అంత అవినీతిగా ఉన్నాడు వాసు:

ఎంతవుండి ఏం లాభం? కోటీశ్వరుడు తన భర్త.

మామగారు పోయినతర్వాత పెద్దదిక్కులేదు అందుచే వాసు ఈస్థితికి రావడం - చేతులో కొల్లకొల్లలుగా డబ్బుకూడా కారణం-మళ్ళా తనంటే పంచ ప్రాణం. తను చెపితేచాలు ఎంత పని అయినా చేస్తాడు. తనకోసమే బతుకుతున్నా అని చెప్పుతుంటాడు తను నిమిషం కనబడకపోయినా మాసినచీర కట్టుకున్నా, తల దువ్వుకోకపోయినా, నవ్వుతూ కనబడక పోయినా, ఎంతబాధ పడతాడో! అటువంటి ఆదరణ వుండి, కనుకనే ఆ లంకలాంటి యింట్లో ఎంత రాత్రిఅయినా ఒక్కత్తె ఒక్క ప్రాణికోసం కనిపెట్టుకుని కూచో గలుగుతోంది.

తనబాగు తనకే తెలియదు. వ్యాపారంల్లో కూడా గుమాస్తా యెల్లాచెపితె అల్లాగే —కష్టం సుఖం తెలియదు. కూలీల కష్టాలు గ్రహించడు. వాళ్ళజీతాలు బత్తాలు అన్నీ గుమాస్తా, ఆ గుమస్తా మంచిపేరు తెచ్చుకోటంకోసం ఖజానా నింపే టట్టుగా చూస్తాడుకాని, దమ్మిడీ అటు ఇటు పోనివ్వడు. పీనాసి వీళ్ళిద్దరిమధ్యా తనది బాధ గట్టిగా కలగజేసుకోని చెవితెకాని వాసు వినడు. అల్లాగే ఆలోచించుకుంటూ నిద్రపోయింది.

అమ్మా దర్మదాతవు తల్లీ మీరే మాకుదిక్కు. పెద్దయ్యగారు వెళ్ళిపోయారు: చిన్నయ్యగోరు రక్షిస్తారుఅని వచ్చాం. అమ్మా నాబిడ్డలకి వేరే ఆదారం లేదు. నాజీవనం పడిపోయింది తల్లీ! అంటూ ఎవరో చంకబిడ్డతో మేడఎక్కి వస్తోంది. మాటలు గదిలోకి స్పష్టంగా వినపడక పోయినా కొంచం అర్ధం అయాయి. గదిలోంచి బయటివసా రాలోకి వస్తుంది. కింద ఇంకాజనం పదిమంది దాకా వున్నారు తనకి అర్థంకాలే—

ఏమిటీ రాముడూ కనుక్కో అంది. బూట్లు పాలిష్ చేస్తూన్న వాడితో.

ఎవర్నడిగి వచ్చా పయికి. తిన్నంగా రావ దమె—

ఏంటే ఆపే సెప్పు.

"పోనిలే వస్తేవచ్చింది. అసలు ఎందుకూ ఏడుస్తుంది."

సెప్పుకో ఆపే, అంటాడు రాముడు.

అమ్మా తల్లీ: సీతమ్మగారూ నన్ను రక్షించండి.

ఏమిటీ, నేను చెయ్యగలిగినంత సహాయం నీకుచేస్తా. ఏడవకూ! సంగతి చెప్పు-

అమ్మా! వీరాస్వామి అంటే నాభర్త. ఎట్లా వుంది అతనికి. అతని భార్యవా చెప్పుఅంది. మిల్లు పెదబాబుగారు పెట్టినప్పటినుండీ అందులో ఎంత పనిచేశాడో, ఆబాబుగారికే తెలియాలి. మిల్లుమెకానికల్ కూడా కొద్దిగా తెలుసు నాభర్తకు. నాపిల్లల దీ నాదీ ప్రారబ్ధం ముసించింది కావును చేతులు మిల్లులోపడి ఎందుకూ పనికిరాకుండా పోయాయి అంతా మీకు వారం రోజులనుండీ తెలిసిందే ఈ సంగతి. ఇక. ఏపనిచేసుకుని బతికేందుకు పనికి రాదు నాభర్త. నాకు ఆరుగురుపిల్లలు. నా జీవనం యెల్లాగడవాలీ బాబుగారు. ఈవారం జీతం బాకీఉందని ఇప్పించారు. కడుపు మండుతోంది మీ దగ్గరకు వచ్చా— మీ యిష్టం అని తలవలా ఏడ్చింది.

నిలువునా నీరయింది సీత. తానువచ్చి పదిసంవత్సరాలు అంతముందు పదిహేను సంవత్సరాలు కష్టపడి పనిచేసినవాడికి ఒకవారం జీతమా? అతను రెక్కలతో కష్టపడి పనిచేశాడు. అతని నెత్తురుకరిగితేనె ఈమిల్లు ఆడింది. తనువచ్చి పని ప్రారంభించితేనే తక్కినవారు పని చేసేవారు. డబ్బు ఖజానాలు నింపటమేనా? తనభర్తది, కాదు ఆ ముసలిగుమాస్తాది ఈపని తనభర్తకు తెలియదు అనుకుంది. సరే వెళ్ళు. నేనుమాస్తాలే. ఏడవకు సాయంత్రంరా అనిచెప్పి లోపలికెళ్ళి తిరిగి మళ్ళీ వచ్చి ఈపూటకు ఏమయినా ఖర్చు పెట్టుకో అంటూ అయిదురూపాయల నోటుయిచ్చి యిక పో ఏడవకు అంది. ఆమాటతో దర్మదాత అనుకుంటూ ఆమనిషి కిందకివెళ్ళింది.

ఇద్దరూ భోంచేస్తున్నారు. వంట ఆవిడ వడ్డిస్తోంది. సీతకు ఏమీ సయించటంలే అన్నం. వీరాస్వామిసంగతి నచ్చచెప్పాలి.

ఏం సీతా? అల్లావున్నావు.

ఏం లేదూ

కోపం వచ్చిందా.

లేదూ

అన్నం తినవేం!

తింటున్నాగా

తొందర తొందరగా భోజనాలు ముగించుకుని పయికి వెళ్ళారు. రాముడు తమలపాకులు సిగ

రెట్లు టేబిల్ మీదపెట్టి వెళ్లిపోయాడు. మంచం మీద పడుకుంది ఆలోచిస్తూ-

సీతా సిగరెట్టు యివ్వవూ! అక్కడే బల్లదగ్గర కూచున్నారుగా తీసుకొండి.

ఏం రాణి అల్లా ఉన్నావు అంటూ మంచం మీదికి రాబోతాడు- వద్దునేనేవస్తా- అంటూ సోఫాలో రెండోపక్కకువచ్చి పాకెట్టుతీసి సిగరెట్టు ఇచ్చి అగ్గిపుల్లగీసి-

చూశారూ- వీరాస్వామికి పాపం ఏమిచ్చారు మీరు అంది. నాకు తెలియదు ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చాడా- డాక్టరుబిల్లు అదీ పంపించమని చెప్పేనేః అన్నాడు-

డాక్టరుబిల్లు చాలాః అతనికి చేసే సహాయం అదేనాః వెంకయ్య ఏమిచ్చాడో తెలియదు నాకు.

అవును మీకు యెందుకు. ఎవరు యెల్లాపోయినా అక్కర్లే నేను ఒక్కత్తె పడితే పరవాలే- మన మూలాన్ని ఏమీ దిక్కులేని పనివాళ్లు కూడా పడాలా? వాళ్ల రక్తం ధారాదత్తం చేస్తేనే ఈభోగం గలుగుతోంది మనకు. మనకేమిటి లక్షలకు అధికార్లమని కార్లలో బుర్రుపగలగొట్టించి విర్రవీగే ఈ భాగ్యవంతులమని గర్వించే మన సాటివాళ్ళందరకూ గతి వాళ్లులేకపోతే ఈ బి ఏ లు ఎమ్ లు ఈ లక్షాధికార్లంతా నిలుస్తారాః మీకు ఏమీ అక్కర్లేదు. ఇప్పుడు ఇంకో సరికొత్తమిల్లు కూడా సంపాయించారు. నేచెపితే వింటారవినమ్మకముమీద చెపుతున్నా. వూళ్లో మీనాన్నగారి పేరు మాపుతున్నారు అంది-

సాధించకూ? సీతా చెయ్యవలసినపని రెండు ముక్కలతో టూకీగా చెప్పిసి తర్వాత సంతోషంగా ఉండు. నే చెయ్యకపోతే సరికదా చెప్పు అంటాడు.

అతనికి ఏమిచ్చారు యిరవై ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. అతనికి పిల్లలకూ ఏమిటి ఆధారం మన మిల్లులో పనిచేసినందు చేతులు లేకుండాపోవడమేనాః అతనిగతి, పిల్లల గతి ఎల్లా చూసుకొంటాడు అంటుంది.

ఏం చెయ్యమంటావో చెప్పు చేస్తా నాకు తెలియదు అని చెప్పాగా-

అతనికి ఏమయినా ఆదారంచూపాలి. మానవసేవే మాధవసేవ. వూరుకుంటే అన్యాయం వడిగట్టుకుని పిల్లాపాప లేకుండాపోతాం అంది.

సరే నీయిష్టం బుక్కుపట్టుకురా అంటాడు.

పట్టుకొచ్చి సంతకంపెట్టండి అంటుంది.

ఎంత యిమ్మంటావు సీతా

నా యిష్టమా-

నీది గాకపోతే నాదా అంటూ దగ్గరగా జరుతాడు- అమ్మగారు యిదేదో కాగితం ఇచ్చారు చీటీవో ఏందోః చదుకో- అంటూ మంచంమీద నున్న వీరాస్వామికి పట్టుకొచ్చిఇస్తుంది నరసమ్మ

విప్పిచూస్తాడు పచ్చకాగితంమూడువేలు కళ్లు మిరుమిట్లు కొల్పుతాయి. కనుచీకటి సరిగ్గా కనపడదు.

ఏయ్ దీపంపట్టుకురా అంటాడు చేతులు వణుకుతాయి గొంతుకూడా సరిగ్గారాదు. దీపంతో నరసమ్మ వస్తుంది. దీపంవెలుతురులో స్పష్టంగా చదువుతాడు మూడువేలుఅంకె చినబాబుసంతకం. ఆశ్చర్యంః

ఏమిటీ మాట్లాడవేం చెక్కురాసి ఇచ్చారే సక్కఏంది. కొంపగుండంవా ఏదన్నా తెలియ సెపుతూ అంది.

నీమొఖం గుండం ఏమిటీ తమాయించు. 3000రూ ఇచ్చారు బాబుగారు మనకు—తర్వాత ఇందులో అమ్మగారు ఉత్తరం రాసిపెట్టారు ఇది పెట్టి చిల్లరకొట్టు ఏదయినా పెట్టుకొని బతకండి అని-

అరిరుణం మనం తీర్చలేం- సీతమ్మ గోదు కడుపు పండాలి' అంటూ ఒక్కసారి ఆకార్మిక దంపతులు భగవంతుడ్ని ప్రార్థించారు-

వారి పాలిటికి కరుణామయుడైన భగవంతుడు నిజంగా ఉన్నాడనిపించింది-